క్లుప్తంగా

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక


జైశ్వల్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్ ఉన్నత పాఠశాలకు చెందిన మాదాసు జైశ్వల్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు షాబొద్దీన్ తెలిపారు. జిల్లాకేంద్రంలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన జైశ్వల్‌ను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు ఎలిపారు. ఈనెల 6న హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు చెప్పారు. విద్యార్థిని పీఈటీ అజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించండి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

వేములవాడ: బోయినపల్లి మండలంలోని మధ్యమానేరు ముంపు గ్రామాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ నారాయణరెడ్డికి ముంపు గ్రామాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. కొండం శ్రీనివాస్‌రెడ్డి, ఎడపల్లి పరశురాములు, గుడి రవీందర్‌రెడ్డి, జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, సారంపల్లి రాజు, స్వామి, ముంపు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెహందీ పోటీలు



ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని హైస్కూల్‌లో విద్యార్థినులకు బుధవారం మెహందీ పోటీలు నిర్వహించారు. నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినులు ఉల్లాసంగా పాల్గొన్నారు. హెచ్‌ఎం ప్రేమలత, ఉపాధ్యాయులు ఎం మంజుల, పుష్పలత, సునీత, కవిత, సరిత, స్వప్న, సుజాతా దేవి, మహేశ్ చంద్ర, ప్రదీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

గంభీరావుపేట: ఫోన్ ట్యాపింగ్ విషయంలో బీఆర్‌ఎస్ పార్టీ, నాయకులపై అసత్య ప్రచారాలు, నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీఆర్‌ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి అన్నారు. మండలకేంద్రంలో బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీపై అక్కసుతో కేటీఆర్‌పై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు దిలీప్, భాస్కర్, జహంగీర్, విజయ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సుతారి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుతారి సంఘం నుంచి రూ.50 వేలతో ఆలయానికి రేకులు, మెట్లు, కలర్స్ వేయించామని సుతారి సంఘం కార్మికులు తెలిపారు. సుతారి సంఘం అధ్యక్షుడు లక్ష్మి నర్సు, ఉపాధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ, గట్లిపల్లి రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీకి తాత్కాలిక మరమ్మతు



సాక్షి ఎఫెక్ట్..

గంభీరావుపేట: మండలకేంద్రంలోని తొమ్మిదో వార్డులో ప్రమాదకరంగా మారిన డ్రైనేజీకి పంచాయతీ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. కూడలిలోని విద్యుత్ స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేయించారు. గత నెల 28న 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి స్పందించారు. డ్రైనేజీపై స్లాబ్ లేకపోవడం, కూడలిలో విద్యుత్ దీపం లేక ప్రమాదాలు జరుగుతున్నాయనే కథనానికి స్పందించి ఆయన తాత్కాలిక చర్యలు చేపట్టారు.

ఏపుగా చెట్లు.. వాహనదారుల పాట్లు


వీర్నపల్లి, కంచర్ల మధ్య రోడ్డుపైకి వచ్చిన చెట్ల కొమ్మలు


రోడ్డు పక్కన వంగిపోయి ప్రమాదకరంగా ఉన్న చెట్టు

- రోడ్లపైకి వస్తున్న చెట్ల కొమ్మలు
- ప్రమాదాలబారిన వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

వీర్నపల్లి : హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు రోడ్డుకిరువైపులా ఏపుగా పెరిగాయి. రోడ్డుపైకి వస్తున్న కొమ్మలతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ప్రమాదాల బారినపడుతున్నామని వాహనపదారులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు చెట్ల కొమ్మలు తొలగించి వాహనదారులు ఇబ్బందుల్లేకుండా చూడాలని కోరుతున్నారు. మండలంలోని గర్జనపల్లి నుంచి ఎల్లారెడ్డిపేటకు మండలకేంద్రం వరకు సింగిల్‌రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చారు. సుమారు 25 కిలోమీటర్ల మేర హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు పెంచారు. ప్రధాన రహదారికి దాదాపు 8 కిలోమీటర్ల మేర ఏపుగా పెరిగాయి. మండలంలోని అంతర్గత రోడ్ల వెంబడి సైతం చెట్ల కొమ్మలు రోడ్లపైకి వస్తున్నాయి. భారీ వృక్షాలు వాటి కొమ్మలు రోడ్డుపైకి రావడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఎదురుగా వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

కొమ్మలు తగులుతున్నాయి



ఇటీవల కురిసిన వర్షాలకు చెట్లు ఏపుగా పెరిగాయి. వాటి కొమ్ములు రోడ్డుపైకి రావడంతో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించడంలో ఇబ్బంది పడుతున్నాం. రోడ్డుపైకి వచ్చిన కొమ్మలను వెంటనే తొలగించాలి.
– కముటం రజినీకాంత్, వీర్నపల్లి

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



ప్రధాన రహదారి వెంట ప్రమాదకరంగా మూల మాలుపులున్నాయి. సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. రోడ్డుకిరువైపులా ఎండిపోయిన చెట్లు తొలగించాలి .
– మాలోత్ దేన్య, మద్దిమల్ల తండా




కళావిహీనంగా ప్రకృతివనం

కోనరావుపేట: మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం కళావిహీనంగా మారింది. కొంత కాలంగా ప్రకృతి వనంపై ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో లోపల చెట్లన్నీ గుర్తు తెలియని వ్యక్తులు విరగ్గొడుతున్నారు. చెత్తా చెదారంతో నిండిపోతోంది. కళాశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు పాఠశాల విడిచే సమయంలో బస్సు కోసం ఇక్కడే ఆగుతున్నారు. అధికారులు స్పందించి పల్లె ప్రకృతి వనాన్ని బాగు చేయాలని కోరుతున్నారు.

ప్రధాన రోడ్ల వెంట మద్యం దుకాణాలు తొలగించాలి


మాట్లాడుతున్న జువ్వాజి విమల

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని ప్రధాన జంక్షన్లు, రహదారులపై ఉన్న మద్యం దుకాణాలను తొలగించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి జువ్వాజి విమల కోరారు. బుధవారం పట్టణంలోని అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవనంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలో మెయిన్ రోడ్ల వెంబడి, పాత బస్టాండ్, గాంధీ చౌక్, కొత్త బస్టాండ్ చౌరస్తాల్లో మద్యం దుకాణాలు ఉండటంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందన్నారు. మహిళల ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారులు ప్రధాన రోడ్ల వెంబడి మద్యం దుకాణాలు తొలగించి రోడ్డుకు వంద మీటర్ల దూరంలో ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో కోడం లలిత, ఆడెపు లావణ్య, పద్మ, విజయ, వడ్డేపల్లి లక్ష్మీ, కోడం అరుణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి


నంది నరేశ్‌కు నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నంది నరేశ్ అన్నారు. మండలకేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు నంది నరేశ్‌ను మండల ప్రధాన కార్యదర్శిగా నియమించగా బుధవారం జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి నియామక పత్రం అందజేశారు. నరేశ్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మాజీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు చందుపట్ల లక్ష్మారెడ్డి, నాయకులు కిరణ్‌నాయక్, బాలయ్య, రవి, దేవదాసు, సోంకుమార్, వేణు, తిరుపతి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బాకూర్‌పల్లితండాకు చెందిన ఓ వ్యక్తి సెల్‌ఫోన్ పోగా.. ఎస్సై రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో రికవరీ చేసి బాధితునికి బుధవారం అప్పగించారు. బాకూర్‌పల్లితండాకు చెందిన రమావత్ మోహన్ సెల్‌ఫోన్ పోయిందని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా రికవరీ చేసుకున్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ఇల్లంతకుంట: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం కందికట్కూర్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఆనందరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించిన క్రీడా దుస్తులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు కే రాజకుమార్ ప్రవీణ్, సుల్తానా, మల్లారెడ్డి, శంకరయ్య, రమాదేవి, సదానందం, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు


సంబరాల్లో పాల్గొన్న నాయకులు

వేములవాడ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్‌రావును నియమించడంతో బోయినపల్లిలో ఆపార్టీ నాయకులు బుధవారం సంబరాలు జరిపారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉదాహరి నర్సింహాచారి, మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, నాయకులు బొంగోని అశోక్‌గౌడ్, కొండం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కొనుకటి హరీశ్, శరత్, గంగాధర్‌చారి, రాజు, వినోద్, ధర్మేంద్ర, కార్తిక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2లక్షల చెక్కు అందజేత

ఇల్లంతకుంట: ఎంపీడీవో కార్యాలయంలో స్లాబ్ వరకు నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు రూ.2లక్షల చెక్కును గృహనిర్మాణదారు మచ్చ బాబుకు కలెక్టరేట్ కార్యాలయంలోని గృహ నిర్మాణ సంస్థ విభాగం అధికారులు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, కూనబోయిన బాలరాజు, అక్కరవేని పోచయ్య, ఐటీసీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో పంటలు నమోదు చేసుకోవాలి

ఇల్లంతకుంట: మండలంలోని వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని రైతులు తమ క్లస్టర్ ఏఈవోల వద్ద వానాకాలంలో వేసిన పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏం సురేశ్‌రెడ్డి బుధవారం తెలిపారు. వరిలో సన్న రకం, దొడ్డు రకం, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు, కంది, పంటలను రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. రైతు భరోసా వర్తింపునకు పంట నమోదు తప్పనిసని ఆమె పేర్కొన్నారు.

వాహనాల తనిఖీ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శివారులో బుధవారం ఎస్సై మోతీరాం ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 10 ద్విచక్రవాహనాలకు జరిమానాలు విధించారు. చలాన్‌లు పెండింగ్‌లో ఉన్న వాహనాలను తనిఖీ చేసి బకాయిలు ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు. ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు.

గంభీరావుపేట: ముస్తాబాద్ మండలంలో జిల్లా మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్ ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా ట్యాక్స్ చెల్లించని రెండు వాహనాలను అధికారులు సీజ్ చేశారు.

నేరాల నియంత్రణకు సహకరించాలి

ఎల్లారెడ్డిపేట: మండలంలో నేరాల నియంత్రణకు పోలీసులకు సహకరించాలని ఎస్సై రాహుల్‌రెడ్డి అన్నారు. నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాహుల్‌రెడ్డిని బుధవారం మండల మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఎస్సై మాట్లాడుతూ.. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నంది కిషన్, ప్రతినిధులు బండారి బాల్‌రెడ్డి, రవి, మీసం రాజం, జవ్వాజి లింగం తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లికి చెందిన భాస్కర్, శివరాం పనినిమిత్తం సిరిసిల్లకు వెళ్లారు. తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఎల్లారెడ్డిపేట నుంచి సిరిసిల్ల వైపు వెళ్తున్న గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్‌కు చెందిన శివరాత్రి రాకేశ్ బైక్ వెంకటాపూర్ శివారులో ఢీకొంది. ఈ ప్రమాదంలో భాస్కర్, రాకేశ్ గాయపడ్డారు. స్థానికులు ఇద్దరిని చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

6 నుంచి నగర సంకీర్తన

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో ఈనెల 6 నుంచి సత్సంగ సదనం ఆధ్వర్యంలో నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు బ్రహ్మచారి తెలిపారు. భక్త సంఘం తరపున మేగి నర్సయ్య, గోశిక దేవదాసు, పోతు ఆంజనేయులు, సనుగుల ఈశ్వర్ భక్తబృందం నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

చిన్నారులకు అన్నప్రాసన

చందుర్తి : మండలంలోని బండపల్లి అంగన్‌వాడీ రెండో కేంద్రంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు బాలామృతం పంపిణీ చేశారు. సబ్‌సెంటర్ పరిధిలో వైద్య పరీక్షలు నిర్వహించరు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బుర్ర రేణుక, న్యాత పద్మ, హెల్త్ సబ్‌సెంటర్ ఇన్‌చార్జి నవ్యజ్యోతి, ఏఎన్‌ఎం వజ్ర, రమణ, తదితరులు పాల్గొన్నారు



గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేటలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నపిల్లలతో పాటు మేకలు, గొర్రెలపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. వీధుల్లోకి రావాలంటే భయంగా ఉందని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కల బెడదను నివారించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి సెల్ : 9963738657

వాట్సాప్ చేయండి..
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ఘనంగా పోచమ్మ బోనాలు


బోయినపల్లి : బోనాలతో ఆలయానికి తరలివెళ్తున్న మహిళలు

వేములవాడ: బోయినపల్లి మండలకేంద్రంలో విశ్వబ్రాహ్మణులు పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. నూతనంగా సారగమ్మను తయారు చేసి బైండ్ల పూజారులతో గ్రామ కూడలిలో ప్రతిష్ఠించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో బోగోజీ భూమయ్య, ఉదారి నర్సింహాచారి, బ్రహ్మ ప్రసాద, మొగలోజి లక్ష్మీరాజం, గంగాచారి, అక్కపల్లి శంకరయ్య, రజనికాంత్, సత్తయ్య, లక్ష్మణ్, హనుమండ్లు, సత్తయ్య, శేఖర్, ఆంజనేయులు, రమేశ్‌చారి, వీరభద్రచారి, వెంకటేశం, లక్ష్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని పాపయ్యపల్లెలో బుధవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య ఆలయానికి తరలివెళ్లారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు.


తంగళ్లపల్లి : పాపయ్యపల్లెలో..

కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎరెడ్డి వెంకటరెడ్డి, బుర్ర నాగయ్య, చెన్నవేని పరశురాం, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండలకేంద్రానికి చెందిన మేరు సంఘం సభ్యులు బుధవారం పోచమ్మ బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఆలయానికి తరలివెళ్లి నైవేద్యం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గట్ల మీనయ్య, మేరు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి


మాట్లాడుతున్న ఎస్సై అశోక్

ఇల్లంతకుంట: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు. మండలంలోని అనంతారంలో బుధవారం రాత్రి మీకోసం పోలీస్ కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లల కదిలికలపై దృష్టిసారించాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వేములవాడ నుంచి గంగాధరకు బస్సు ప్రారంభం


బస్సును ప్రారంభిస్తున్న ఆర్టీసీ అధికారులు

వేములవాడ : వేములవాడ నుంచి గంగాధరకు, రామన్నపేట–రత్నంపేటకు ఆర్టీసీ బస్సులను బుధవారం అధికారులు ప్రారంభించారు. గంగాధర వెళ్లేవారికి వేములవాడ బస్టాండ్ నుంచి ఉదయం 7 గంటలకు, 10.20 గంటలకు, మధ్యాహ్నం 2.50 గంటలకు, సాయంత్రం 6.10 గంటలకు, రామన్నపేట, రత్నంపేట మీదుగా వెళ్లేందుకు ఉదయం 8.40గంటలకు, సాయంత్రం 3.40 గంటలకు బస్సు అందుబాటులో ఉంటుందని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు.

జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్‌పై అవగాహన



వీర్నపల్లి: మండలంలోని జవహర్‌లాల్‌నాయక్ తండాలో జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్‌పై అవగాహన సదస్సును గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి ఎస్. అనిల్, కార్యదర్శి ప్రవీణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ తరఫున శ్యామల, ఎంపీడీవో అబ్దుల్ వాజిద్, తహసీల్దార్ ముక్తార్ పాషా గిరిజనులతో మాట్లాడారు. ఆధార్ కార్డు, వికలాంగుల పెన్షన్, వృద్ధాప్య పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐసీడీఎస్ పోషణ్ అభియాన్, పీఎంజేఏవై ఆయుష్మాన్ భారత్, పీఎం జనధన్ యోజన పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి కొత్తపల్లి జయ, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు పంపిణీ

ఇల్లంతకుంట: కందికట్కూర్ హరిజనవాడ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు కరీంనగర్‌లోని బాలాజీనగర్‌కు చెందిన లయన్స్ క్లబ్ సభ్యులు స్కూల్ బ్యాగులు అందజేశారు. హెచ్‌ఎం బద్దం రవీందర్ రెడ్డి, రాజు, లయన్స్ క్లబ్ సభ్యులు రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.